



భీమారంలో నేలరాలిన మామిడికాయలు

కార్మికులకు న్యాయం చేస్తాం



ఆర్కె 7 గనిపై మాట్లాడుతున్న వంశీకృష్ణ



భీమారంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

శ్రీరాంపూర్, మే 7: పెద్దపల్లి ఎంపీగా తనను గెలిపిస్తే సింగరేణి కార్మికులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ అన్నారు. ఆర్కె 7 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య హాజరై మాట్లాడారు. పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మాఫీ, సొంతింటి పథకం అమలు చేయిస్తామని, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామన్నారు. కార్మికులు ఐకమత్యంతో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వీరభద్రయ్య, సమ్మయ్య, బాజీసైదా, కిషన్‌రావు, సంపత్, రాచర్ల చంద్ర మోహన్ పాల్గొన్నారు. గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌పి 3, 3ఎ గనిపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు శంకర్‌రావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. భీంరావు, గరిగె స్వామి, కలవేన శ్యామ్, పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: పదేండ్ల బీజేపీ పాలనలో దేశ ప్రగతి దెబ్బ తిందని, నిరుద్యోగం పెరిగిపోయిందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మందమర్రికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలనకు, కేంద్రంలో బీజేపీ పాలనకు తేడా ఏమి లేదన్నారు.మోదీకి ఆదాని, అంబానీ తప్ప ప్రజలు అవసరం లేదన్నారు.

రాష్ట్రంలో సంఘటిత అసంఘటిత కార్మికుల హక్కులే ధ్యేయమని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. మందమర్రిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోదీ పాలనలో కార్మిక రంగం దెబ్బ తిన్నదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించాలని కోరారు. సమ్మయ్యదేవి భూమయ్య, రాంశెట్టి నరేందర్, సదానందం పాల్గొన్నారు.

భీమారం: పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి కోరారు. కొత్త చెరువు వద్ద ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. పోతనపల్లి, బూరుగుపల్లి, నర్సింగాపూర్, కాజీపల్లి, దాంపూర్, ధర్మారం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరారు. సత్యనారాయణ రెడ్డి, రవి, రాంరెడ్డి పాల్గొన్నారు.

కన్నెపల్లి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి అన్నారు. జన్కాపూర్, టేకులపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సృజన నర్సింగ రావు, శంకర్, రాకేశ్‌శర్మ, రామాంజనేయ పాల్గొన్నారు.

భీమిని: పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను భారీమెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ మండల కేంద్రంలో ఉపాధిహామీ కూలీలను కోరారు. మల్లీడి హనుమాన్ దేవాలయ వార్షికోత్సవానికి హాజరయ్యా రు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి వివాహ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేశారు.

బెల్లంపల్లి: పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకట స్వామి పేర్కొన్నారు. కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్లు వారి వార్డుల పరిధిలో ముమ్మరంగా ప్రచారం చేయాలన్నారు. అనంతరం 20వ వార్డు కౌన్సిలర్ గోసిక రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు.



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న గడ్డం వినోద్

ఓట్ల కోసం పాట్లు..!

ఓటర్ల మెప్పు కోసం విశ్వ ప్రయత్నాలు

మంచిర్యాల, మే 7(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల కోసం అభ్యర్థులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఓటర్లను ఆకట్టుకునేందుకు నాయకులు, అభ్యర్థులు రకరకాల విన్యాసాలు ప్రదర్శిస్తు న్నారు. రోడ్ల పక్కన ఉండే చిన్నపాటి హోటళ్లలో టిఫిన్లు చేయడం, టీ తాగుతూ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీ కృష్ణ తరుపున ఆయన తండ్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద మంగళవారం భీమారం మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ చిన్నారిని ఎత్తుకుని ఓటర్లను ఆకట్టు కునే ప్రయత్నం చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తన సోదరుడి కుమారుడు వంశీకృష్ణ కోసం చేస్తున్న ప్రచారంలో భాగంగా మోటార్ సైకిల్‌పై ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. బీ ఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఇటీవల మందమర్రి మండలంలో నిర్వహించిన ప్రచారంలో ఓ హోటల్‌కు వెళ్లి దోశ వేసి ఓట్లు అభ్యర్థించారు.

ప్రజల మద్దతు ఎవరికో...!

ప్రచారంలో తలమునకలవుతున్న అభ్యర్థుల భవితవ్యం ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంది. అభ్యర్థులకు మద్దతుగా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలతోపాటు కుటుంబ సభ్యులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకమ వుతూ వారి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికలు దగ్గర పడుతుండటంతో తాయిలాలకు తెరలేపే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఓటర్లకు నగదు, మద్యం పంపిణీకి రంగం సిద్ధమై నట్లు తెలుస్తోంది. ఏరియాల వారీగా నాయకులకు బాధ్యతలు అప్పగించడం ద్వారా ఓటర్లకు తాయిలాలు అందే విధంగా ప్రణాళికలు తయారు చేసినట్లు సమాచారం.

అకాల వర్షం.. అపార నష్టం

- భారీగా నేలరాలిన మామిడి
- తడిసి ముద్దయిన ధాన్యం
- పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం





నస్పూర్‌లోని అల్లూరి సీతారామరాజు నగర్‌లో కూలిన చెట్టు, దండేపల్లిలో తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతు

మంచిర్యాల, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. అకాల వర్షానికి రైతులకు అపార నష్టం వాటిల్లింది. పలు మండలాల్లో కోతకు వచ్చిన మామిడి నేలరాలగా, కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసింది. కాంటా వేసిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు పంపాలని, తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తరువాత కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ మోతీలాల్ తహసీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేశారు. పంట నష్టం అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 3.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

నస్పూర్: నస్పూర్‌లో భారీ గాలులతో వర్షం కురిసింది. తాళ్లపల్లి పునరావాస కాలనీ సమీపంలో 11కేవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై చెట్టు పడడంతో విద్యుత్ స్తంభం విరిగి ట్రాన్స్‌ఫార్మర్ కిందపడింది. అల్లూరి సీతారామరాజు నగర్‌లో విద్యుత్ వైర్లపై చెట్టు పడడంతో విద్యుత్ స్తంభం విరిగిపడిపోయింది. పలు చోట్ల విద్యుత్ అంతరాయం కలిగింది. విద్యుత్ అధికారులు, సిబ్బంది మరమ్మతు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. సత్వరమే మరమ్మతు పూర్తి చేసి సరఫరా ఇస్తామని ఏఈ రాంమూర్తి తెలిపారు.

భీమారం: మండలంలో గాలి దుమారంతో వడగండ్ల వర్షం కురిసింది. చేతికొచ్చిన వరి పంట నేలమట్టం కాగా కోత దశలో ఉన్న మామిడి కాయలు నేలరాలాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడుకునేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు. కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ కవర్లు లేక ఇండ్లలో నుంచి కవర్లు తెచ్చి కప్పినా ధాన్యం తడిసిపోయింది. ధాన్యం కాంటా వేసి పదిహేను రోజులు గడుస్తున్నా తరలించకపోవడంతో తడిసిపోయింది.నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

చెన్నూరు: మండలంలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం పడింది. లంబడిపల్లి, లింగంపల్లి, అక్కెపల్లి, అంగ్రాజ్‌పల్లి, కిష్టంపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా కవర్లు కప్పారు. కొన్ని చోట్ల కవర్లపై నీరు చేరి ధాన్యం తడిసింది. వర్షం నీరు చేరడంతో రైతులు నీటిని ఎత్తిపోశారు.

హాజీపూర్: అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. ధాన్యం ఆరడానికి 15 రోజులు పడుతుందని, కాంటా వేయడానికి మరికొన్ని రోజులు ఆగాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

దండేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు రైతులు కుప్పలు పోసి ఉంచారు. వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాలకు రైతులు పరుగులు పెడుతూ ధాన్యంను తడవకుండా ఉండేందుకు కవర్లు కప్పుతూ ఇబ్బందులు పడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు లేకపోవడంతో రైతులు అద్దెకు తీసుకు వచ్చారు. కొన్ని కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది.

జైపూర్: కుందారం, కిష్టాపూర్, పౌనూరు, వేలాల, శివ్వారం గ్రామాల్లో ఈదురుగాలులతో వడగండ్ల వాన పడింది. రోడ్లపై ఉన్న చెట్లు నేలకొరిగాయి. ఈదురుగాలులతో చెట్లు విద్యుత్ తీగలపై పడడంతో అంతరాయం ఏర్పడింది. ఈదురుగాలులకు మామిడికాయలు రాలిపోయాయి.

చెన్నూరు: చెన్నూరు పట్టణం, మండలంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పట్టణంలోని నాలాలు ఉప్పొంగి ప్రవహించడంతో పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌక్ వద్ద నాలాల్లోని నీరు రహదారిపైకి రావడంతో అంబేద్కర్ విగ్రహం ఎదుట చెత్తాచెదారం పేరుకుపోయింది.

మందమర్రి రూరల్: సారంగపల్లి కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. నెల రోజులుగా పలు గ్రామాల నుంచి వచ్చిన ధాన్యం రైసుమిల్లులకు తరలించకపోవడంతో కొనుగోలు కేంద్రంలోనే ఉండిపోయింది. ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తాండూర్: మండలంలో ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో వడగండ్ల వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు వర్షం పడడంతో మామిడికాయలు నేలరాలాయి. నీలాయపల్లి, అచ్చలాపూర్ గ్రామాల్లో విద్యుత్ వైర్లపై చెట్లు విరిగి పడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అధికారులు మరమ్మతు చేసి విద్యుత్‌ను పునరుద్దరించారు.

కన్నెపల్లి: మండలంలో కురిసిన గాలివానకు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలోని స్టేజ్ రేకులు ఎగిరి రోడ్డుపై పడ్డాయి. రేకులు విద్యుత్ వైర్ల పై పడడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. మండలంలో పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. మెట్‌పల్లిలో విద్యుత్ స్తంభం విరిగి పడింది.

వేమనపల్లి: మండలంలో వడగండ్లతో కూడిన భారీ వర్షం పడింది. గంట పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో చేతికొచ్చిన వరి పంట నేలకొరిగింది. కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. వేమనపల్లిలో గాలివానకు చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ తీగలపై చెట్లు పడడంతో అంతరాయం ఏర్పడింది. ఎండతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు వర్షంతో కొంత ఉపశమనం పొందారు.

నెన్నెల: మండలంలో పలు పంటలకు తీవ్ర నష్టం జరిగింది. మామిడికాయలు నేలరాలాయి. కళ్లాల్లోని ధాన్యం తడిసిపోయింది. ఒకటి, రెండు రోజుల్లో మామిడికాయలు కోసి మార్కెట్‌కు తరలించాల్సి ఉండగా నేలరాలాయని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

కాసిపేట: మల్కేపల్లిలోని కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడిసింది. టార్పాలిన్‌లు లేకపోవడంతో ధాన్యం తడిసిపోయింది. రైతులు నష్టపోయారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్లనే ధాన్యం తడిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం కొనాలన్నారు.



లంబడిపల్లిలో ధాన్యంపై కప్పిన కవర్లు



భీమారంలో నేలకొరిగిన వరి పంట



వేలాలలో విరిగిన చెట్లు

చిరుతపులి సంచారం

అడవుల్లోకి వెళ్లవద్దు



కుందారంలో పులి పాదముద్రలు

జైపూర్, మే 7: మండలంలోని కుందారం, జైపూర్ క్రాస్‌రోడ్డు అటవీ ప్రాంతాల్లో చిరుతపులి సంచరిస్తోందని అటవీ అభివృద్ధి సంస్థ జిల్లా రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ మంగళవారం తెలిపారు. కుందారం సమీపంలోని అటవీ అభివృద్ధి సంస్థ నీలగిరి ప్లాంటేషన్ వద్ద రెండు రోజుల క్రితం సంచరించిన చిరుతపులి పాదముద్రలు గుర్తించామని చెప్పారు. అటవీ ప్రాంత సమీప ప్రాంతాలైన కుందారం, నర్సింగాపూర్, మద్దులపల్లి, ఆరేపల్లి గ్రామస్థులు అడవులోకి వెళ్లవద్దన్నారు. చిరుతపులి సంచారం దృష్ట్యా పంట పొలాలకు కరెంటు తీగలు పెట్టవద్దని, చిరుతపులికి హానీ కలిగించే ప్రయత్నాలు చేయవద్దన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ, అటవీ శాఖ అధికారుల సమన్వయంతో ప్రజలు అడవుల్లోకి వెళ్లకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఫైర్ సేఫ్టీ పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఏసీసీ, మే 7: అగ్నిమాపక నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని జాతీయ విద్యార్థి సమాఖ్య నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఫైర్ స్టేషన్‌లో ఫైర్ ఆఫీసర్ దేవేందర్‌కు వినతిపత్రం అందించారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నాయని, ఏదైనా ఫైర్ ప్రమాదం జరిగితే పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందన్నారు. ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు.నాయకులు వంశీ, శివతేజ పాల్గొన్నారు.

ఉపాధి క్షేత్రాలు.. ప్రచార వేదికలు...

- ఉపాధి కూలీల వద్దకే వెళ్తున్న పార్టీల నేతలు
- ఉదయమే గ్రామాల్లో ప్రచార హోరు

దండేపల్లి, మే 7: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. కూలీలు అధిక సంఖ్యలో పనులకు హాజరవుతుండటంతో రాజకీయ నాయకులు ఉపాధి క్షేత్రాలను ఎన్నికల ప్రచార వేదికలుగా ఎంచుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులకు మద్దతుగా ఆయా పార్టీల నేతలు, నాయకులు ఉపాధిహామీ పనులు జరిగే చోట ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ కూలీల ఓట్లను రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కో పని ప్రాంతంలో 200 మంది నుంచి 250 మంది వరకు కూలీలు పనులకు హాజరవుతు న్నారు. పెద్ద గ్రామ పంచాయతీలో కూలీల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఉదయం పూట ప్రచారానికి అనువైన సమయం కావడంతో ఉపాధి కూలీలు పని చేసే పని ప్రదేశాలకు వెళ్లి తమ పార్టీ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

ఖర్చు లేకుండా ప్రచారం

గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించాలంటే జనసమీకరణకు ఖర్చు చేయాల్సి వస్తుంది. రాజకీయ పార్టీల సమావేశాలకు వచ్చే వారికి వాహనాలు, హాజరైన వారికి ఎంతో కొంత చెల్లించాల్సి ఉంటుంది. గ్రామాల్లో ఉదయం 6గంటల నుంచి 12గంటల వరకు ఉపాధిహామీ పని ప్రదేశాల్లో ప్రజలు ఎక్కువగా ఉంటున్నారు. ముఖ్య నేతలు తమ ప్రచారానికి ఎలాంటి ఖర్చు లేకుండా పని ప్రదేశాలకు వెళ్ళి ప్రచారం చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో పలు పార్టీల నాయకులు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం చేపడుతున్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో పేదవారికి సంక్షేమ ఫలాలు



తాళ్లపేట ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

దండేపల్లి, మే7: ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ పేదవాడికి కాంగ్రెస్ సంక్షేమ ఫలాలు అందాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మళ్ళీ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని మంగళవారం తాళ్లపేట, నాగసముద్రం, మాకులపేట, లింగాపూర్. ఆల్లీపూర్, గుడిరేవు, మదాపూర్, నర్సాపూర్ గ్రామాలోని ఎన్ని కల ప్రచార సభలో మాట్లాడారు. ప్రతి పేదవాడికి ఇందిమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు. బీజేపికి ఓటు వేసి గెలిపిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ నాయకులు వ హాట్లా డ ు త ు న్నా ర న్నా ర ు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అదికూడా బీజేపికి వేసినట్టే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఆగస్టు 15లోపే రైతులకు రూ. 2లక్షల పం ట రుణమాఫీ చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారన్నారు. ఆర్‌జీపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు త్రిమూర్తి, పార్టీ అధ్యక్షకార్యదర్శు వెంకటేశ్వర్లు, సతీష్, ఎంపీపీ శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు దుర్గప్రసాద్, మాజీ ఎంపీపీలు కాంతరావు, శకుంతల, మాజీ వైస్ ఎంపీపీ రాజేందర్, ఎంపీటీసీలు శ్రీనివాస్, నవీన్, హేమలత, మౌలిక మణేమ్మ, కమలాకర్ పాల్గొన్నారు.

మోదీతోనే దేశం అభివృద్ధి

జన్నారం, మే 7: దేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్రమోదీయే మళ్లీ ప్రధాన మంత్రి కావాలని ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గెడెం నగేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే దేశం ఉన్నత స్థాయిలో ఉందంటే మోదీతోనే సాధ్యమైందన్నారు. ప్రజల కోసం మోదీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు రఘునాధ్, నాయకులు మదుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్: మండలంలో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, వెంకటకృష్ణ, చిరంజీవి, భరత్‌కుమార్, విజయ్, శ్రీనివాస్, శేషగిరి, ప్రశాంత్, సతీష్, శంకర్, సాయివర్ధన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

వెంట వెంటనే ధాన్యం తరలించాలి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నస్పూర్, మే 7 : తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ సూచించారు. నస్పూర్ పట్టణం సీతారాంపల్లి రైతు వేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ధాన్యం బస్తాలు తరలించడానికి లారీలు సరిగ్గా రావడం లేదని అదనపు కలెకర్‌కు ఫోన్ చేసి కేంద్రం నిర్వాహకులు చెప్పారు. దీంతో ఆయన కొనుగోలు కేంద్రానికి వచ్చి ధాన్యం నిల్వలను పరిశీలించి రైస్ మిల్లర్లకు, లారీ ట్రాన్స్‌పోర్టు వారికి త్వరగా లారీలను పంపించి ధాన్యం తరలించాలని సూచించారు. ఎప్పటి కప్పుడు ధాన్యంను తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ దర్శి మధుకర్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి



ముల్కల్లలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

హాజీపూర్, మే 7 : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మే 13న పోలింగ్ అనంతరం జూన్ 4న జరగనున్న కౌంటింగ్ ప్రక్రియకు హాజీపూర్ మండలం ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో సౌకర్యా లు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం ముల్కల్లలోని కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను అదనపు కలెక్టర్లు రాహుల్, మోతిలాల్, ఆర్డీవో రాములు, ప్రత్యేక ఉప పాలన అధికారి చంద్రకళ, హాజీపూర్ తహసీల్దార్ సతీష్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకోవాల న్నారు. కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. కౌంటర్లు, విద్యుత్, ఇంటర్‌నెట్, తాగునీరు ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు బాధ్యతాయు తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, మే 7: పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 8వ తేదీన పోస్టల్ బ్యాలెట్ గడువు ముగియనుంది. ఇప్పటి వరకు వినియోగించుకోని వారు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం జిల్లాలో 3 ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

CUB TRUST AND EXCELLENCE SINCE 1904
సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

డిమాండ్ ప్రకటన - ప్రచురణ

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన - మీ అందరికీ అకనాలెడ్జ్‌మెంట్ ద్వారా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా 09.02.2024న పంపబడినది మరియు తిరిగి వచ్చినది. అందువలన ఈ ప్రకటన ఇవ్వబడుతున్నది.

నం. 1) M/s. అశ్విక అప్పరెల్స్, షాప్ నం.5-130&131, మార్కెట్ రోడ్, మంచిర్యాల, అదిలాబాద్-504208, నం.2) శ్రీమతి. కల్వ సవిత, భర్త.కల్వ సీతారామ్ రెడ్డి, ఇ.నం.9-7/2, చేల్పూర్, హుజూరాబాద్ మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ-505122, నం.3, శ్రీ కల్వ సీతారామ్ రెడ్డి, తండ్రి. కల్వ మనోహర్ రెడ్డి, ఇ.నం. 9-7/2, చేల్పూర్, హుజూరాబాద్ మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ-505122,

డియర్ సర్/మేడమ్

విషయం : M/s. శ్రీ అశ్విక అప్పరెల్స్ పేరున గల సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, మంచిర్యాల బ్రాంచ్‌లో లోన్ అకౌంట్/ఓవర్‌డ్రాఫ్ట్

05.02.2024 నాటికి బకాయి మొత్తం రూ.8,52,791/- (రూపాయలు ఎనిమిది లక్షల యాభై రెండు వేల ఏడు వందల తొంభై ఒకటి మాత్రమే)లను లోన్ అకౌంట్ నం. 512120020021718 అయిన మీలోని నం.1 నుండి 3 కొరకు ఉమ్మడిగా మరియు విడివిడిగా, రూ.1,04,856/- (రూపాయలు ఒక లక్ష నాలుగు వేల ఎనిమిది వందల యాభై ఆరు మాత్రమే) లోన్ అకౌంట్ నం. 501812080088319 అయిన మీలోని నం.1 నుండి 3 కొరకు ఉమ్మడిగా మరియు విడివిడిగా, రూ.78,502/- (రూపాయలు డెబ్బై ఎనిమిది వేల ఐదు వందల రెండు మాత్రమే) లోన్ అకౌంట్ నం. 501812080069632 అయిన మీలోని నం.1 నుండి 3 కొరకు ఉమ్మడిగా మరియు విడివిడిగా, లోన్ అకౌంట్ నం.501812080069632 అగు 9.25% ప్లస్ 2.00% అపరాధ వడ్డీ సంవత్సరానికి (కాంపౌండ్ చేయబడినది),లోన్ అకౌంట్ నం.501812080088319 అగు 9.25% ప్లస్ 2.00% అపరాధ వడ్డీ సంవత్సరానికి (కాంపౌండ్ చేయబడినది),లోన్ అకౌంట్ నం.512120020021718 అగు 14.25% ప్లస్ 2.00% అపరాధ వడ్డీ సంవత్సరానికి (కాంపౌండ్ చేయబడినది), చెల్లింపు తేది వరకు 06.02.2024 నుండి నెలవారీ వాయిదాలను తదుపరి వడ్డీతో మిమ్ములందరినీ చెల్లించమని కోరుతూ 09.02.2024న SARFAESI యాక్ట్ క్రింద బ్యాంక్ ప్రకటన జారీ చేసినది. మీ అందరికీ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపబడిన ప్రకటనలు తిరిగి వచ్చినవి.

అందువలన, ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా రూ.8,52,791/- (రూపాయలు ఎనిమిది లక్షల యాభై రెండు వేల ఏడు వందల తొంభై ఒకటి మాత్రమే)లను లోన్ అకౌంట్ నం. 512120020021718 అయిన మీలోని నం.1 నుండి 3 కొరకు ఉమ్మడిగా మరియు విడివిడిగా, రూ.1,04,856/- (రూపాయలు ఒక లక్ష నాలుగు వేల ఎనిమిది వందల యాభై ఆరు మాత్రమే) లోన్ అకౌంట్ నం. 501812080088319 అయిన మీలోని నం.1 నుండి 3 కొరకు ఉమ్మడిగా మరియు విడివిడిగా, రూ.78,502/- (రూపాయలు డెబ్బై ఎనిమిది వేల ఐదు వందల రెండు మాత్రమే) లోన్ అకౌంట్ నం. 501812080069632 అయిన మీలోని నం.1 నుండి 3 కొరకు ఉమ్మడిగా మరియు విడివిడిగా, లోన్ అకౌంట్ నం.501812080069632 అగు 9.25% ప్లస్ 2.00% అపరాధ వడ్డీ సంవత్సరానికి (కాంపౌండ్ చేయబడినది),లోన్ అకౌంట్ నం.501812080088319 అగు 9.25% ప్లస్ 2.00% అపరాధ వడ్డీ సంవత్సరానికి (కాంపౌండ్ చేయబడినది),లోన్ అకౌంట్ నం.512120020021718 అగు 14.25% ప్లస్ 2.00% అపరాధ వడ్డీ సంవత్సరానికి (కాంపౌండ్ చేయబడినది), చెల్లింపు తేది వరకు 06.02.2024 నుండి నెలవారీ వాయిదాలతో తదుపరి వడ్డీని చెల్లించమని తిరిగి మిమ్మల్ని కోరడమైనది. లేనిచో దిగువ షెడ్యూలులో ఇచ్చిన సెక్యూర్డ్ అస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు తన హక్కులను వినియోగించుకొనుట బ్యాంకుకు తప్పనిసరి అవుతుంది. బ్యాంకుకు అందుబాటులోని ఏదేని ఇతర పరిష్కారం/హక్కుకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ ప్రకటన జారీ చేయబడినది/ప్రచురించబడినది.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి

షెడ్యూలు-A :ఆస్తి-1: (శ్రీమతి. కల్వ సవిత, భర్త.కల్వ సీతారామ్ రెడ్డి యజమానిగా గల ఆస్తి) జిపి జైపూర్ పరుధులలోని జైపూర్ శివారు వద్ద గల సర్వే నం. 327 (327/1 పహాని ప్రకారం) మరియు సర్వే నం. 325 (325/1 పహాని ప్రకారం) లోని 200చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ నం.44 ఓపెన్ హౌజ్ సరిహద్దులు: ఉత్తరం: 30 అ.ల రోడ్, దక్షిణం: ప్లాట్ నం.43, తూర్పు: 25అ.ల రోడ్, పశ్చిమం: ప్లాట్ నం. 53.

షెడ్యూలు-బి: ఆస్తి-2:(శ్రీ కల్వ సీతారామ్ రెడ్డి, తండ్రి. కల్వ మనోహర్ రెడ్డి యజమానిగా గల ఆస్తి) జిపి జైపూర్ పరుధులలోని జైపూర్ శివారు వద్ద గల సర్వే నం. 327 (327/1 పహాని ప్రకారం) మరియు సర్వే నం. 325 (325/1 పహాని ప్రకారం) లోని 200చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ నం.59 ఓపెన్ హౌజ్ సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.60, దక్షిణం: 30 అ.ల రోడ్, తూర్పు: 25అ.ల రోడ్, పశ్చిమం: ప్లాట్ నం. 63.

ప్రదేశం: కుంబకోణం, తేది: 08-05-2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి









విద్యార్థి దశ నుంచే

ఓటుపై అవగాహన

పదో తరగతి సాంఘిక శాస్త్రంలో పాఠ్యాంశం



నమూనా పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు (ఫైల్)

కోటపల్లి, మే 7: ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరునికి వజ్రాయుధం ఓటు హక్కు. 18 ఏండ్లకు ఓటు హక్కు పొందవచ్చు. పోలింగ్ ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ, అభ్యర్థులు, ప్రచారాలు, ఓట్ల లెక్కింపు, బాధ్యతాయుత మైన ప్రభుత్వం ఏర్పాటు తదితర అంశాలపై విద్యార్థి దశలోనే పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నారు. పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు పదో తరగతి సాంఘిక శాస్త్రంలో 16వ పాఠంగా దేశంలో ఎన్నికల ప్రక్రియ అనే పాఠ్యాంశాన్ని పొందుపర్చారు. యేటా పాఠశా లల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగా హన కల్పించే ఉద్దేశ్యంతో నమూనా ఎన్నికలు నిర్వహిస్తూ పోలింగ్‌పై అవగాహన కల్పిస్తున్నారు. పాఠ్యాంశంలో ఎన్నికల కమిషనర్, ప్రకటన, పోలింగ్ సన్నద్ధం, రాజకీయ పార్టీల తరుపున అభ్యర్థులు పోటీ చేయడం, ప్రచారం, ఓటింగ్, లెక్కింపు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలను వివరించి విద్యార్థులతో చేయిస్తున్నారు. విద్యార్థులే అన్ని పాత్రలను పోషిస్తున్నారు. అభ్యర్థులుగా నిల్చుని ప్రచారం సైతం చేస్తూ ఆకట్టుకోవడంతో పాటు ఎన్నికల ప్రక్రియ, పోలింగ్ విధానంపై అవగాహన కలిగి ఉంటున్నారు.

నగదు తరలింపునకు ఆధారాలు తప్పనిసరి

- రూ. 4లక్షలను పట్టుకున్న ఎస్సై చిరంజీవి

మెట్‌పల్లి, మే, 7 : లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా నగదు తరలింపునకు తప్పని సరిగా ఆధారాలను వెంట ఉంచుకోవాలని మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి సూచించారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఎస్సై చిరంజీవి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలను చేపట్టారు. తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా ద్విచక్ర వాహనంపై రూ. 4లక్షల నగదును తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలను చూపించక పోవడంతో అతని వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకుని ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా వ్యాపారరీత్యా లేదా ఆసపత్రితో పాటు ఏదైనా అత్యవసర పరిస్థితిల్లో రూ. 50వేలకు పైగా డబ్బులు తరలిస్తే తప్పనిసరిగా ధృవీకరణ పత్రాలు, రశీదులు, ఆధారలతో డబ్బును తరలించాలని సూచించారు.





బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

బెల్లంపల్లి, మే 7: పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గోమాసేను గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పు సురేందర్‌లు కోరారు. మం గళవారం అగర్వాల్ భవన్‌లో నిర్వహించిన ఎస్టీ మోర్చా పెద్దపల్లి పార్ల మెంట్ సమ్మేళనంలో మాట్లాడారు. ఎస్టీ మహిళను రాష్ట్రపతిని చేసిన ఘన త ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. మళ్లీ మోదీ ప్రధాని అయి తేనే దేశంలోని ప్రజలందరు సంతోషంగా ఉంటారన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. అజ్మీర శ్రీనివాస్, గోనె శ్యాంసుందర్‌రావు, మల్లారెడ్డి, మున్నారాజా సిసోడియా, గోవర్ధన్, దూది ప్రకాష్, రాజులాల్‌యదవ్, బద్రనాయక్, రామయ్య యాదవ్, కమల, గీత, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

తాండూర్, మే 7: మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రజలను కోరారు. అచ్చలాపూర్‌లో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గట్టు మురళీదర్‌రావు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించాలని పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. నోముల ఉపేందర్‌గౌడ్, సొత్కు సుదర్శన్, రమేష్, మహంత్ అర్జున్‌కుమార్, సంగి సంతోష్, విజయ్‌కుమార్, రజనీ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని ఇందిరానగర్, శ్రీనివాసనగర్‌లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వెంకట్రావు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పల్లె రాజు, రఘునాథ్ రెడ్డి, రాజయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కళ, కౌన్సిలర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కాసిపేట, మే 7: మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీటీసీ నవనందుల చంద్రమౌళి, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, నాయకులు 100 మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వినోద్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, నాయకులు వంశీకృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

జన్నారం, మే 7: జన్నారం మండల కేంద్రంలో మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాజారాంరెడ్డి, ఎర్ర చంద్రశేఖర్, ఫజల్‌ఖాన్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం



ప్రవీణ్‌ను సన్మానిస్తున్న నాయకులు

జన్నారం, మే 7: జన్నారంలో సోమవారం చెత్త కుప్పలో దొరికిన శిశువును చూసి పోలీసులకు సమాచారం అందించిన బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్‌ను మంగళవారం సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రవీణ్ శిశువును చూసి వెంటనే డయల్ 100కు ఫోన్ చేయడంతో శిశువు సురక్షితంగా ఉందన్నారు. లచ్చన్న, శ్రీకాంత్‌రెడ్డి, ఇమ్రాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

మందమర్రిటౌన్, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాదిగ సామాజిక వర్గానికి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్కసీటు కూడా కేటాయించకపోవడం సరైంది కాదన్నారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు బీజేపీ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ నెల 9న మందమర్రికి మందకృష్ణ మాదిగ వస్తున్నారని, ఆయన సభను విజయవంతం చేయాలన్నారు. నాయకులు శ్రీనివాస్, సారంగం, శంకర్, రాజ్‌కుమార్, రాజేష్, అరుణ్, పాల్గొన్నారు.

వర్షం.. అతలాకుతలం..

మంచిర్యాల, కుమరం భీం జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి పలు చోట్ల ధాన్యం తడిసి పోయింది. చెట్లు విరిగిపడ్డాయి. ఇళ్లపై కప్పులు లేచిపోయాయి.



పునరావాస కాలనీ సమీపంలో పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్



కన్నెపల్లిలో రోడ్డుపై పడిన రేకులు



కాగజ్‌నగర్‌లో కురుస్తున్న వర్షం

నగదు పట్టివేత

కాసిపేట, మే 7: సోమగూడెం వద్ద ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్‌టీ చెక్‌ పోస్టు వద్ద మంగళవారం ఉదయం వాహన తనిఖీల్లో ఆధారాలు లేని నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజంపేట నుంచి బెల్లంపల్లి వైపు వెళ్తున్న చుంచు రాజమౌళిని తనిఖీ చేయగా రూ. 88 వేల నగదు, అలాగే మహారాష్ట్ర యావత్మల్‌జిల్లాకు చెందిన జుబేర్‌ఖాన్‌ను తనిఖీ చేయగా రూ.64,500 దొరికింది. ఈ నగదును స్వాధీనం చేసుకున్నామని కాసిపేట ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌ తెలిపారు.

న్యాయవాది మృతికి సంతాపం

లక్షెట్టిపేటరూరల్‌, మే 7 : లక్షెట్టిపేట పట్టణానికి చెందిన న్యాయవాది వేల్పుల తిరుమలేష్‌ అనారోగ్యంతో మృతిచెందగా మున్సిఫ్‌ మెజిస్ట్రేట్‌ కోర్టు బార్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో మంగళవారం సంతాపం సభ నిర్వహించారు. బార్‌ అసోసియేషన్‌ హాల్‌లో న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం పాటించి తిరుమలేష్‌కు సంతాపం ప్రకటించారు. తిరుమలేష్‌ ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్‌, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రాజేశ్వర్‌, న్యాయవాదులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను ఓడించాలి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్‌

మందమర్రిటౌన్‌, మే 7: మనువాద మతోన్మాద పార్టీ అయిన బీజేపీని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్‌ కోరారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసి ఉద్యోగాల జీవితాలతో చెలగాట మాట మాడుతున్నారన్నారు. మోదీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం, రిజర్వేషన్‌లను రద్దు చేస్తారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌ కాంగ్రెస్‌ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలన్నారు. సత్యనారాయణ, కామెర దుర్గరాజ్‌, మిట్టపల్లి పౌలు, రాజేశం, పద్మ, వెంకన్న, జనార్దన్‌, సంతోష్‌, శ్రీనాథ్‌, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

శబరిమలలో భక్తుల పరిమితిపై నియంత్రణ వద్దు

శ్రీరాంపూర్‌, మే 7: శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు భక్తుల పరిమితిపై నియంత్రణ విధించవద్దని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ(ఏబీఏపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్‌ రావు, కార్యదర్శి పుల్లం రాజు కోరారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, కేరళ ట్రావెన్‌ కోర్‌ దేవస్థానం రోజుకు 80 వేల మంది మాత్రమే అయ్యప్ప స్వామి దర్శనం చేసుకునేలా వర్చువల్‌ (ఆన్‌లైన్‌) బుకింగ్‌పై పరిమతి విధిస్తామని చెప్పడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఓ వైపు వసతులు పెంచి, మరింత మంది భక్తులు అయ్యప్పను దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాల్సింది పోయి పరిమితులు విధించడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో పోలీసుల ఆధ్వర్యంలో నియంత్రణ ఉండగా, విజయవంతంగా దర్శనం అయ్యేదన్నారు. ఈసారి దేవస్థానం ఆధీనంలోకి తీసుకోవడంతో దర్శనానికి 12 నుంచి 18 గంటల వరకు సమయం పట్టిందని పేర్కొన్నారు. ఆహారం, తాగునీరు, కూర్చునే వసతి, టాయిలెట్లు, తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు.

సంఘు మల్లయ్య పల్లెలో బీఆర్‌ఎస్‌ ప్రచారం

నస్పూర్‌, మే 7: పెద్దపల్లి పార్లమెంట్‌ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ ను గెలిపించాలని మంగళవారం సంఘ మల్లయ్య పల్లెలో ఇంటింటికి బీఆర్‌ఎస్‌ నాయకులు ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన బీఆర్‌ఎస్‌కు మళ్లీ అవకాశం ఇవ్వాలని కోరారు. అక్కురి సుబ్బయ్య, పవన్‌ కు మార్‌, గరిసె రామస్వామి, వంగ తిరుపతి, గట్టయ్య, మోహన్‌, పాల్గొన్నారు.

విస్తరిస్తున్న తలసేమియా వ్యాధి

-దివ్యాంగులుగా గుర్తించినా అందని పింఛన్‌ - నేటికి అమలుకు నోచుకోని వైనం - నేడు ప్రపంచ తలసేమియా నివారణ దినం

కలెక్టరేట్‌/కాసిపేట, మే 7: రక్త పిశాచిలా పట్టి పీడిస్తున్న తలసేమియా సికిల్‌ సెల్‌ వ్యాధితో అనేక మంది బలవుతున్నారు. ఇది చాపకింద నీరులా విస్తరిస్తోంది. జిల్లాలో 380 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నారు. ఈ వ్యాధి బారిన పడిన కుటుంబాలకు ఆర్థిక భారంతో పాటు బాధిత పిల్లలు నరక యాతన అనుభవిస్తున్నారు. ఎముక మూలుగులో హిమోగ్లోబిన్‌, ఎర్ర రక్తకణాలు ఉత్పత్తి నిలిచిపోవడంతో ఈ వ్యాధి బారిన పడతారు. వ్యాధిగ్రస్తులకు రెడ్‌క్రాస్‌ సొసైటీ ద్వారా ఉచితంగా రక్తం అందిస్తున్నారు.

-దివ్యాంగులుగా గుర్తించినా..

2018లో కేసీఆర్‌ ప్రభుత్వం తలసేమియా వ్యాధిగ్రస్తులను దివ్యాంగులుగా గుర్తించి జీవో నెంబరు 5 విడుదల చేసింది. అర్హులందరికి సదరం సర్టిఫికెట్లు అందించారు. పింఛన్‌లు, ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు అందడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో తలసేమియా బాధితులను దివ్యాంగులుగా గుర్తించి రూ.10 వేల పింఛన్‌ అందిస్తోంది. రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అందించాలి.

- ఆరోగ్యశ్రీతో కొంత ఊరట

తలసేమియా సికిల్‌ సెల్‌ వ్యాధిగ్రస్తులను ఆరోగ్యశ్రీలో చేర్చడం ద్వారా



రక్తం ఎక్కించుకుంటున్న తలసేమియా వ్యాధిగ్రస్తులు (ఫైల్‌)

బాధితులకు కొంత ఊరట లభించింది. ఈ పథకాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చేందుకు రెడ్‌క్రాస్‌ సొసైటీ కృషి చేసింది. సొసైటీ ద్వారా రక్తాన్ని ఉచితంగా అందిస్తుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి రవాణా చార్జీలు చెల్లిస్తున్నారు.

-హెచ్‌బీఏ2 పరీక్షలు తప్పనిసరి

పుట్టే పిల్లలు తలసేమియా వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే పెళ్లికి ముందు యువతీ, యువకులు హెచ్‌బీఏ2 పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. గతంలోఈ పరీక్షలు చేయించుకోవడానికి హైద్రాబాద్‌కు వెళ్లేవారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో పరీక్షలు చేస్తున్నారు. వ్యాధి ఉందని తేలితే సంకోచించకుండా పెళ్లిని రద్దు చేసుకోవడం మంచిది.

-జిల్లాలో 380 మంది వ్యాధిగ్రస్తులు

ఇండియన్‌ రెడ్‌క్రాస్‌ సొసైటీ జిల్లాలో 2012 నుంచి తలసేమియా వ్యాధిగ్రస్తులకు చికిత్స, రక్తం అందిస్తోంది. ఇందుకోసం సొసైటీ ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించారు. వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. టూడీ ఎకో టెస్టు క్యాంపులు, డీఎన్‌ఏ, హెచ్‌బీఎల్‌పీ టెస్టులు, బోన్‌ మ్యారో మార్పిడి వంటి చికిత్సలు అందిస్తున్నారు.

హెమటాలజీ డాక్టర్‌లను నియమించాలి

- రంజిత్‌కుమార్‌, తలసేమియా వెల్ఫేర్‌ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి



తలసేమియా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతున్న నేపధ్యంలో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రుల్లో హెమటాలజీ డాక్టర్‌లను నియమించాలి. దీంతో బాధితులకు సరైన వైద్యం అందుతుంది. సరైన ఇంజక్షన్‌లను ఇస్తే బాధితులకు ఆర్థికభారం తగ్గుతుంది. తలసేమియా చికిత్స కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి. బాధితులను ఆదుకోవాలి.

ఇద్దరు పిల్లలను పోగొట్టుకున్నా

- దుర్గం ప్రమీల, కొండాపూర్‌ యాప



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తమకు ఈ వ్యాధి పేరేంటో తెలియదు. వ్యాధి బారిన పడి ఇద్దరు కూతుళ్లు చనిపోయారు. సక్రమమైన వైద్య సేవలు అందకపోవడం వల్ల ఇద్దరు పిల్లలను కోల్పోయాను. ఇప్పటికైనా వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి.

అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం

- డాక్టర్‌ ప్రియాంక సక్సేనా, రెడ్‌క్రాస్‌ బ్లడ్‌బ్యాంకు వైద్యురాలు



ఆశా వర్కర్లతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధి నివారణపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. జన్యు, వంశపారం పర్యంగా వస్తున్న వ్యాధిని నియంత్రించేందుకు అవగాహన కల్పిస్తున్నాం. పెళ్లికి ముందు అందరు హెచ్‌బీఏ2 పరీక్షలు చేయించుకోవాలి. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాం. మేనరికం వివాహాలు చేసుకోకూడదు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



నెన్నెలలో మాట్లాడుతున్న సీఐ

నెన్నెల, మే 7: పార్లమెంట్‌ ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని బెల్లంపల్లి రూరల్‌ సీఐ అఫ్జలుద్దీన్‌ అన్నారు. ప్రలోభాలకు గురికాకుండా ఇష్టమైన నాయకుడికి ఓటువేయాలని కోరారు. మండల కేంద్రంలో మంగళవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్‌ కేంద్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించాలని చూసే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రధానంగా యువత సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. తప్పుడు పనులు చేసి కేసుల పాలు కావద న్నారు. డేవిడ్‌లాల్‌ తన్సిలామా, సీఐలు రాకేష్‌ మిశ్రా, విపిన్‌కుమార్‌, నెన్నెల ఎస్సై ప్రసాద్‌, హెచ్‌సీ విజయ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఖనిజ సంపద వినియోగంలో నేతలు విఫలం

నస్పూర్‌, మే 7 : గోదావరి నది తీరంలో ఉన్న అపార ఖనిజ సంపదను వినియోగంలోకి తీసుకురావడంలో నేతలు విఫలం చెందారని పెద్దపల్లి పార్లమెంట్‌ స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్‌ నతానియేలు విమర్శించారు. నస్పూర్‌ ప్రెస్‌ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెందిన యువతకు ఉద్యోగ అవకాశాలతో విద్య, వైద్యం వంటి వాటిని కల్పించడంతో నిర్లక్ష్యం జరిగిందని చెప్పారు. తనకు అవకాశం కల్పించి పార్లమెంట్‌ కు పంపితే తాను శాయశక్తుల పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డికొండ స్వామి, కర్ల మహేందర్‌, మోహన్‌దాస్‌ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేసి మళ్లీ మోసపోవద్దు

బెల్లంపల్లి, మే 7 : పార్లమెంట్‌ ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీకి ఓట్లు వేసి మళ్లీ మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం లింగాపూర్‌లో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్‌ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గతంలో బీఆర్‌ఎస్‌ పేదల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేసిందని వివరించారు. జెడ్పీ వైస్‌ చైర్మన్‌ తొంగల సత్యనారాయణ, ఎంపీపీ గోమాస శ్రీనివాస్‌, మాజీ ఎంపీపీ సుభాష్‌రావు, మండల అధ్యక్షుడు గణేష్‌గౌడ్‌, నాయకులు వెంకటేష్‌,మల్లేష్‌, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసిపేట: గడ్డం కుటుంబ పాలనతో ప్రజలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మంగళవారం గురువాపూర్‌ గ్రామంలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. డబ్బుతో రాజకీయం చేసే వ్యాపారవేత్తలు గడ్డం కుటుంబం అని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఉంటారని, వీరిని ప్రజలు నమ్మవద్దన్నారు. బీఆర్‌ఎస్‌ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీ రాంచందర్‌, నాయకులు బాదు, తిరుపతియాద్‌, మోటూరి వేణు, రాంటెంకి వాసుదేవ్‌, అగ్గి సత్తయ్య, బుగ్గరాజు , సాయికుమార్‌ పాల్గొన్నారు.

ఫసల్‌ బీమా.. రైతులకు ధీమా

- పీఎం ఫసల్‌ బీమా యోజనకు కేంద్రం ఆమోదం
- ఈ వానాకాలం సీజన్‌ నుంచి అమలుకు సన్నాహాలు
- పథకంతో రైతులకు ప్రయోజనం
- జిల్లా వ్యాప్తంగా 4.6లక్షల ఎకరాల్లో వివిధ పంటలు

చింతలమానేపల్లి, మే 7: ప్రధానమంత్రి ఫసల్‌ బీమా యోజన (పంటలబీమా పథకం) అమలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. వానాకాలం సీజన్‌ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. పథకం అమలైతే జిల్లాలోని సుమారు 1.5లక్షల మంది రైతులకు లబ్ధిచేకూరే అవకాశం ఉంది. అయితే ప్రతీ ఏటా వడగండ్లు, అకాల వర్షాలు, తుఫాన్‌లు, అతివృష్టి, అనావృష్టివల్ల ఎంతోమంది రైతులు పంటలను నష్టపో వాల్సి వస్తున్నది. ఆరుగాలం కష్టపడి పంటలు చేతికొచ్చే దశలో ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయే రైతన్నలకు ఈ పంటబీమా పథకం వల్ల కొంత అండగా నిలవనుంది. జిల్లాలోని రైతన్నలు ముఖ్యంగా వర్షాధారిత పంటలైన సోయా, పత్తి, మొక్కజొన్న, కంది, వరి, పెసర, మినుములు వంటి పంటలతోపాటు ఇతర పంటలు జిల్లాలో ఈ ఏడాది 4.6లక్షల ఎకరాల్లో సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. అయితే పంటనష్టం వాటిల్లిన ప్రతీసారి ప్రభుత్వాలు కొండంత నష్టం జరిగితే.. ఇసుమంత పరిహారం అందజే యడం పరిపాటిగా మారింది. పెట్టిన పెట్టుబడులు సైతం రాకపోవడంతో అన్నదాతలు బోరుమం టున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం అంద జేసే పరిహారం ప్రతి రైతును ఆదుకోలేకపోతోంది. ఈ ఫసల్‌ బీమా యోజన పథకం అ మలులోకి వస్తే రైతులకు మేలు జరుగుతుందని చెబుతున్నారు.



అధిక వర్షాలకు నష్టపోయిన పత్తి పంట చూపుతున్న రైతు(ఫైల్‌)

● ఆదుకునేవారు కరువు..

2019నుంచి జిల్లాలో పంటల బీమా పథకం అమలు కావడం లేదు. దీంతో అకాల వర్షాలతో పంటలు నష్టపో యిన బాధిత రైతులను ఆదుకునేవారు కరువయ్యారు. కష్టపడి సాగు చేసిన పంటలు నష్టపోయిన సమయంలో ప్రభుత్వం ప్రాథమిక సర్వేతోనే సరిపెడుతోందంటున్నారు. కొన్నిసార్లు రైతుల వారీగా సర్వే చేసేందుకు సంబంధిత వ్యవసాయశాఖ ముందుకు రాని పరిస్థితి ఉంది. దీనికి తోడు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్‌ సబ్సిడీ మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. యాసంగిలో పంటలు నష్టపోయిన రైతులకు ఈ పథకం అమలులో లేకపోవడంతో ప్రభుత్వం ఇచ్చే పరిహారం కోసం అన్నదాతలు ఎదురుచూపులు తప్పడం లేదు. ఫసల్‌బీమా పథకంలో ఎకరానికి నిర్దేశించిన వ్యయంలో రైతులు కేవలం1.5 శాతం మాత్రమే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. రైతు వాటా ప్రీమియం కూడా ప్రభుత్వమే భరిస్తుందని మంత్రులు చెబుతున్నారు. కార్యరూపం దాల్చితే రైతులకు భరోసా ఏర్పడనుంది.



పథకం అమలైతే రైతులకు మేలు..

ఫసల్‌బీమా యోజన పథకం ద్వారా పంటలు నష్టపోతే బీమా పరిహారం వచ్చే అవకాశం ఉంటుంది. ఈ పథకం అమలు చేస్తే రైతులకు మేలు జరుగుతుంది. ఏటా ప్రకృతి వైపరిత్యాలతో పంటలు నష్టపోతున్నాం. ప్రభుత్వం రైతుల కోసం ఇలాంటి పథకాలు అమలు చేయాలి.

- భాస్కర్‌, రైతు

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే అమలు..

ఫసల్‌బీమా యోజన పథకం ఈ వానాకాలం సీజన్‌ నుంచి ప్రారంభం అవుతుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఉన్నతాధికారులు వివరాలు సేకరించారు. గ్రామాలు, మండలాల వారీగా యూనిట్‌గా తీసుకొని విధివిధానాలు ఖరారు కావాల్సి ఉన్నది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు పూర్తి స్థాయిలో రాగానే అమలు చేస్తాం.

- శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి

బీఆర్‌ఎస్‌ను ఆదరించాలి

ఆసిఫాబాద్‌ రూరల్‌,మే 7: పార్లమెంట్‌ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని నాయకులు కోరారు. ఆసిఫాబాద్‌ మండలం గుండి గ్రామంలో మంగళ వారం బీఆర్‌ఎస్‌ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్‌, అలీబీన్‌ అహ్మద్‌, అరుణ, బలరాంనాయక్‌,బాబురావు,భీమేష్‌, లక్ష్మి, నారాయణ, మోహన్‌, మల్లేష్‌, ప్రవీణ్‌, సాలం, లక్ష్మణ్‌, రాజు పాల్గొన్నారు.

జైనూర్‌: పార్లమెంట్‌ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని పార్టీ మండల అధ్యక్షుడు ఇంతీయాజ్‌లాలఖాన్‌ ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. మండలంలోని గౌరి, భుసిమెట్ట, భుసిమెట్ట క్యాంప్‌, జాడుగూడ, రాసిమెట్ట, ధబోలి, దేవుగూడ, కొద్దుగూడ తదితర గ్రామాల్లో ఇంతీయాజ్‌ లాలఖాన్‌ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కుంర తిరుమల, వైస్‌ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్‌ తదితరులు ఇంటింటికీ తిరిగి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆత్రం శంకర్‌ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: కాంగ్రెస్‌ అబద్దాల హామీలను నమ్మవద్దని జడ్పీటీసీ అజయ్‌కుమార్‌ అన్నారు. మండలంలోని బెండార, చిన్న బెండార గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌ అభ్యర్థి ఆత్రం సక్కును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెంటు, వినోద్‌, రాకేష్‌, కమలాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్‌(టి): మండలంలోని హీరాపూర్‌, కేశవపట్నం, భూపాలపట్నం గ్రామాల్లో బీఆర్‌ఎస్‌ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును అత్యధిక మెజార్టీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజు, కిశోర్‌, షాహీద్‌, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే బీఆర్‌ఎస్‌కు బలం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దండె విఠల్‌

బెజ్జూరు, మే 7: కార్యకర్తలే బీఆర్‌ఎస్‌కు బలమని ఎమ్మెల్సీ దండె విఠల్‌ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్‌ బూత్‌ స్థాయి కార్యకర్తల సమావేశం ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఉండే ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న వారిని గుర్తించాలని కోరారు. ఇప్పటికే గత అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత మాటలు నమ్మి మోస పోయామని చెప్పారు. మరోసారి మాయ మాటలు చెప్పే వారిమాటలు నమ్మి మోస పోవద్దని, బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ పుష్పలత, నాయకులు చిన్నయ్య, జనార్దన్‌, మహేష్‌, సమియోద్దీన్‌, తిరుపతి, రాజేష్‌, భాగ్యజ్యోతి,రాజన్న, అశోక్‌, సంతోష్‌, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

కాగజ్‌నగర్‌, మే 7: ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న శాసన సభ ఎన్నికలకు మంగళగిరిలో నారా లోకేష్‌ గెలు పు కోసం టీడీపీ ఆదిలాబాద్‌ పార్లమెంటు అధ్యక్షుడు గుళ్లపల్లి ఆనంద్‌, సభ్యులు మంగళవారం మంగళగిరిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆత్మరాం, సభ్యులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న గుళ్లపల్లి ఆనంద్‌

పేదల సంక్షేమమే ధ్యేయం

పెంచికలపేట, మే 7: పేదల సంక్షేమమే మోదీ ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ నాయకులు అన్నారు. మండలంలోని కొండపల్లి గ్రామంలో మంగళవారం పార్లమెంట్‌ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి గొడెం నగేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజన్న, నాయకులు గణపతి, పురుషోత్తం, నాగేష్‌, మధుకర్‌, భుజంగరావు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

సిర్పూర్‌(టి), మే 7: మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను మంగళవారం కార్యకర్తలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, కీజర్‌ హుస్సేన్‌, అఖిల్‌, సోహెల్‌ అహ్మద్‌, ఇష్తియాఖ్‌ హుస్సేన్‌ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి

కౌటాల, మే 7: పార్లమెంట్‌ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ముత్తంపేట గ్రామంలోని అంబేద్కర్‌ విగ్రహం గద్దెపైకి చెప్పులతో ఎక్కి ప్రచారం నిర్వహించిన బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్‌ యువజన సంఘం నాయకులు శంకర్‌, వెంకటేష్‌,రాజ్‌కుమార్‌, మోతిరాం, మహేదర్‌, శ్యాంరావు, అరుణ్‌, దామాజీ, సృజన్‌,సాయికృష్ణ, శ్యాంరావు, మహేష్‌, ప్రవీణ్‌, శ్రీనివాస్‌, రమేశ్‌ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

కాగజ్‌నగర్‌, మే 7: కాగజ్‌నగర్‌ భజరంగ్‌దళ్‌ చౌక్‌ సమీపంలోని హనుమాన్‌ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజరి నారాయణ శర్మ ఆధ్వర్యంలో సిందూ ర పూజ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యార్థుల్లో ఆసక్తిని పెంచాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

సిర్పూర్‌(టి), మే 7: విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. సిర్పూర్‌(టి) మండలంలోని హుడ్కిలి గ్రామంలో గత అయిదు రోజులు గా జరుగుతున్న సద్గురు సంత్‌ నాందేవ్‌ మహారాజ్‌ బాల సంస్కార్‌ శిబిరాన్ని మంగళవారం ఎమ్మె ల్యే పాల్వాయి హరీష్‌బాబు సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహకులను అభినందించారు. ధర్మ పరిరక్షణ కోసం విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడం కోసం ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని తెలిపారు.

కాగజ్‌నగర్‌: కాగజ్‌నగర్‌ రైల్వే స్టేషన్‌ ప్రాంగణంలో మంగళవారం రైల్వే యాత్రిక్‌ సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్‌ హరీష్‌ బాబు మాట్లాడుతూ వేసవిలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన రైల్వే యాత్రిక్‌ సేవా సమితి వారిని అభినందించారు. కార్యక్రమంలో ప్రయాగ్‌తివారి, పవన్‌ బల్దువా, పురుషోత్తం జవార్‌, అశోక్‌ లోయా, సిసిఐ కైలాష్‌ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

కాగజ్‌నగర్‌, మే 7: కాగజ్‌నగర్‌ సంజీవయ్య కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్‌ జానిమియా మూడో వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్‌ చైర్మన్‌ దస్తగిర్‌ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి మాజీ కౌన్సిలర్‌ జానిమియ చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ స్వామిశెట్టి రాజేందర్‌, కౌన్సిలర్లు, జాకీర్‌, హబీబ్‌ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

సిర్పూర్‌(టి), మే 7: సిర్పూర్‌(టి) మండల కేంద్రంలోని బస్టాండు ఏరియాలో అశోక్‌ ఆర్య గురూజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

11 క్వింటాళ్ల రేషన్‌ బియ్యం పట్టివేత

చింతలమానేపల్లి, మే 7: చింతలమానేపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుంచి గూడెం మీదుగా మహారాష్ట్రలోని అహిరి, ఆళ్లపల్లికి అక్రమంగా మోటారు సైకిళ్లు, ఆటోలో తరలిస్తున్న 11 క్వింటాళ్ల రేషన్‌ బియాన్ని మంగళవారం టాస్క్‌ఫోర్స్‌ అధికారులు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీసురేష్‌కుమార్‌ ఆదేశాల మేరకు గూడెం గ్రామంలో తనిఖీలు నిర్వహించగా ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోలో తరలిస్తున్న బియ్యంను పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్‌ సీఐ రాణా ప్రతాప్‌ తెలిపారు. బియ్యం, వాహనాలు సీజ్‌ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో సిబ్బంది మధు, రమేష్‌, సంజీవ్‌, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం జిల్లా వార్తలు
8
బుధవారం 8 మే 2024





కౌటాలలో పిడుగు పాటుకు మృతి చెందిన ఎద్దు





పెంచికలపేటలో వరి ధాన్యంపై కప్పిన కవర్లు, దహెగాం మండలంలో తడిసి పోయిన ధాన్యం

ఈదురు గాలులు.. వర్షం

- నేలకొరిన చెట్లు
- తడిసి ముద్దయిన ధాన్యం
- జిల్లాలో 11.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- ఒక్కసారిగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

ఆసిఫాబాద్, మే 7: కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఈదురు గాలులు.. వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా 11.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. గాలుల తీవ్రతకు పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. కెరమెరి మండలంలోని ఆసిఫాబాద్-ఉట్నూరు ప్రధాన రహదారిపై ఈదురు గాలులకు భారీ వృక్షాలకు నేలకొరిగాయి. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. దహెగాం మండలంలో తాటిచెట్టుపై పిడుగు పడింది. కౌటాల మండలం నాగవెల్లి గ్రామంలో పిడుగ పాటుకు ఎద్దు మృతి చెందింది. వర్షానికి పెంచికల్‌పేట, దహెగాం మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొచ్చిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది.

చల్లబడిన వాతావరణం..

ఇన్ని రోజులు బానుడి ఉగ్రరూపం ఎండవేడిమితో ప్రజలు అల్లాడి పోయారు. జిల్లాలో 46 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మంగళవారం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉదయం నుంచి ఆకాశం మేఘా వృతమై వాతావరణం చల్లబడింది. మధ్యాహ్నం వేళల్లో జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. జిల్లాలోని తిర్యాణి మండలంలో 39.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలో మంగళవారం అకాల వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ వేడిమి అధికంగా ఉంది. అకాల వర్షంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడినట్లయింది. అకాల వర్షంతో పట్టణంలోని లోతట్టు ప్రాం తాల్లోకి వర్షం నీరువచ్చింది. పలు కాలనీలో ఉన్న మట్టి రోడ్లు పూర్తిగా బురదమయంగా మారాయి.

బెజ్జూరు: బెజ్జూరు మండలంలో మంగళవారం ఈదురుగాలులతో కూడిన తేలిక పాటి రాళ్ల వర్షం కురిసింది. మండలంలోని కుకుడ, కోర్తిగూడ, అంబగట్టు, కాటేపల్లి తదితర గ్రామాల్లో రాళ్ల వర్షం కురిసింది. దీంతో ప్రజలు, పవువులు ఇబ్బందులు పడ్డాయి. ఈదురు గాలుల బీభత్సానికి మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్ల పైకప్పులు గాలికి లేచిపోయాయి. ఉదయంనుంచి ఆకాశం పూర్తిగా మేఘావృతమై సాయంత్రం ఈదురు గాలులు వీచాయి.

చింతలమానేపల్లి: మండలంలో సాయంత్రం ఈదురు గాలు లు వీస్తూ వర్షం కురిసింది. పలు గ్రామాల్లో రాళ్ల వర్షం కురిసింది. దీంతో వరి పంట నేలకొరిగింది. వర్షానికి అంతర్గత రోడ్లు బురద మయంగా మారా యి.

పెంచికలపేట: మండలంలో ఈదు రుగాలులతో కూడిన వర్షం కురిసింది. సా యంత్రం ఒక్కసారిగా వర్షం కురిసింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొంత మంది రైతులు వరి ధాన్యం తడిసి ముద్ద అయింది. కోత దశలో ఉన్న వరి పంట నేల కొరిగింది. వర్షం కారణంగాపలు గ్రామాల్లో అంతర్గత రోడ్లు బురదమయంగా మారాయి. ఉదయం నుంచి కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రెబ్బెన: రెబ్బెనలో మంగళవారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. ఈదురు గాలులతో వర్షం కురియటంతో పలు చెట్లు నెలకొరిగాయి. అలాగే పలు చోట్ల విద్యుత్ స్తంబాలు పడిపోయాయి. కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

దహెగాం: మండలంలో ఈదురు గాలులతో కూడి వర్షం కురిసింది. దీంతో మండల వ్యాప్తంగా కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగింది. అలాగే వరి ధాన్యం కొంత మేరకు దెబ్బతిన్నది. ఈదురు గాలుల బీభత్సంతో వరి దాన్యం కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పేందకు రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. వర్షంకారణంగా విద్యుత్ సర ఫరా నిలిచి పోవడంతో అంధకారం నెల కొంది.

కెరమెరి: మండలంలో మంగళ వారం ఈదు రుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఆదిలాబాద్- ఆసిఫాబాద్ ప్రధాన రహదారిపై గోయ గాం గ్రామ సమీపంలో భారీ వృక్షం నేల కూలింది. దీంతో కొద్ది సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామస్థుల సహకారంతో చెట్టును తొలగించడంతో రాక పోకలు ప్రారంభమయ్యాయి.

సిర్పూర్(యు): మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురి సింది. వారం పది రోజులుగా ఎండలు దంచికొట్టడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. గంటపాటు ఈదురుగాలులు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

కౌటాల: మండలంలో ఈదురుగాలులతో కూడిన తేలిక పాటి రాళ్ల వర్షం కురిసింది. మండల కేంద్రంలో పిడుగు పాటుకు మొర్లె దస్రుకు చెందిన ఎద్దు మృతి చెందింది. ఉదయం నుంచి ఆకాశం పూర్తిగా మేఘావృతమై సాయంత్రం ఈదురు గాలులు వీచాయి.

రహదారిపై చేరిన వరదనీరు

వాంకిడి: మండలంలో మంగళవారం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. గ్రామా ల్లో ఇళ్లపై కప్పులు లేచిపోయాయి. మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో రహదారులపై నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. చౌపన్‌గుడ చౌరస్తా వద్ద ఎన్‌హెచ్‌ఐ అధికారులు నిర్మించిన సైడ్ డ్రైన్ ద్వారా వరద నీరు బయటకు పోవడానికి సరైన మార్గం లేకపోవడం తో రోడ్డుపైనే వరద నీరు నిలిచి పోయాయి. గంట పాటు రోడ్డుపై మోకాల లోతు వరకు వరద నీరు నిలిచి ఉండడంతో రాకపోకలకు ఆటంకం కలిగింది.





చింతలమానేపల్లిలో కురుస్తున్న రాళ్ల వర్షం



వాంకిడిలో వాగును తలపిస్తున్న ప్రధాన రహదారి



రెబ్బెనలో నేలకొరిగిన చెట్టు

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

దహెగాం, మే 7: ప్రభుత్వం నిబంధనల ప్రకారం రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు రావాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఆలస్యతం చేయకుండా .కొనుగోలు చేపట్టాలని డీసీఎస్‌వో వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని లగ్గాం, దహెగాం, ఒడ్డుగూడ, కుంచవెల్లి, చంద్రపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం ఎప్పటికప్పుడు కాంటా వేసే విధంగా సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలనిసూచించారు. కార్యక్రమంలో సీఈవో బక్కయ్య తదిత రులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

వాంకిడి, మే 7: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ లక్ష్మణ్ తెలిపారు. హౌస్ వైరింగ్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సెల్‌ఫోన్ రిపేరింగ్ కోసం ఈ నెల 24 లోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 9949412159లో సంప్రదించాలని సూచించారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.


పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటరు స్లిప్పులు పంపిణీ
- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మే 7: ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిదిలోని సిర్పూర్, ఆసిఫాబాద్, అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వ హించేందుకు పక డ్బందీ ఏర్పాట్లు చేశామని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లలో జరగనున్న ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, పొరపాట్లు లేకుండా ప్రశాంత తాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని తెలిపారు. పోలింగ్ రోజు పూర్తి స్థాయిలో ఓటింగ్ జరిగే విదంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో 85 సంవత్సరాల వయస్సుపైబడిన వయో వృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులకు హోం ఓటింగ్ ద్వారా అవకాశం కల్పించామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుదీకరణ, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, ర్యాంపుల ఏర్పాటుతో పాటు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. అత్యవసర సేవలు అందిస్తున్న వారు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు పోస్టల్‌బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈ నెల 8వ తేదీ వరకు ఆర్డీవో కార్యాలయంలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామవని చెప్పారు. ఈ నెల 6వ తేదీ వరకు 1,934 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 4,56,309 మది ఇటర్లకు గాను ఇప్పటివరకు 4,24,356మందికి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటరు స్లిప్పులు పంపిణీ చేశామని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎన్నికల నాయబ్ తహసీల్దార్ జితేందర్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకోవాలి



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న డీఆర్‌డీవో కిషన్

జైపూర్, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని చీఫ్ నోడల్ అధికారి, డీఆర్‌డీవో కిషన్ అన్నారు. మంగళవారం ఐకే1ఏ గని వద్ద కార్మికులకు కళాజాత బృందంతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ బూత్‌లలో ఓటరు శాతం చాలా తక్కువగా ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. చుట్టు పక్కల వారికి కూడా ఓటుపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కార్మికులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ అజ్మీర రమేష్, రాంచం దర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

శ్రీరాంపూర్, మే 7 : కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టారు. కాంట్రాక్టర్ టెండర్ ముగిసి మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు వేతనాలు ఇవ్వకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. సింగరేణి బిల్లు ఇవ్వడం లేని వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు విన్న వించామని, కానీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. కార్మికులకు వేతనాలు ఇప్పిస్తూ, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్వప్న, సమ్మక్క, శారద, సుజాత, అనిత, లక్ష్మి, చిన్నక్క, బుచ్చవ్వ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్

కార్మికుల పని వేళలు మార్చాలి

- ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీ

రామకృష్ణాపూర్, మే 7: వేసవి ఎండల దృష్ట్యా కార్మికులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం కార్మికుల పని వేళలను మార్చాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీ అన్నారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో చాలా చోట్ల కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో ఇండియా కూటమి గెలుస్తుం దన్నారు. దాన్ని తట్టుకోలేని బీజేపీ విద్వేష ప్రచారాలు చేస్తూ మతాలను రెచ్చగొట్టే విధంగా కుట్రలు పనునతుందన్నారు. కార్మికులు ముక్త కంఠంతో బీజేపీని తిప్పికొట్టాలన్నారు. సింగరేణి కార్మికులు చాలా కాలంగా ఎదురు చూస్తున్న పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్సు యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారని చెప్పారు. సొంతింటి పథకం అమలు చేస్తామని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడానికి ఒప్పుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, ఆర్కేపీ సీహెచ్‌పి పిట్ కార్యదర్శి హరిరామకృష్ణ, కమిటీ సభ్యులు మాదాసి వేణుగోపాల్, శ్రీనివాస్ యాదవ్, ఓసీ పిట్ కమిటీ సభ్యులు కోరేల శ్రీనివాస్, రమేష్, పుష్పరాజ్, గోవిందుల రమేష్, గాజుల రాయ మల్లు, దేవానందం తదితరులు పాల్గొన్నారు.

పల్లె ఓటర్లపైనే పార్టీల దృష్టి

- పట్టణ ప్రాంతంలో గత అసెంబ్లీ ఎన్నికలలో తక్కువగా పోలింగ్
- గ్రామాల్లో జోరుగా ప్రధాన పార్టీల ప్రచారం



ఆసిఫాబాద్‌రూరల్, మే 7: పార్లమెంట్ ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలన్నీ ప్రచారంలో వేగం పెంచాయి. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల ఓటర్ల మద్దతు కూడగట్టేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2023లో అసెంబ్లీ ఎన్నికలలో పట్టణ ప్రాంతాల్లో 70 శాతనికి మించి పోలింగ్ నమోదు కాలేదు. గ్రామీణ ప్రాంతాల్లో 75 నుంచి 80 శాతం నమోదైంది. దీంతో పార్టీలన్నీ పల్లె ఓటర్లపైనే ఆశలు పెట్టుకున్నారు.

రెండు నియోజకవర్గాల పరిధిలో..

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలలో గత అసెంబ్లీ ఎన్నికలలో మండలాల వారిగా నమోదైన పోలింగ్ శాతం ఈ విధంగా ఉంది. ఆసిఫాబాద్‌లో 85.44 శాతం, గాదిగూడలో 80.76, జైనూర్‌లో 79.55, కెర మెరిలో 81.67, లింగాపూర్‌లో 81.55, నార్నూర్‌లో 76.88, రెబ్బెనలో 82.92, సిర్పూర్ (యూ)లో 84.44, తిర్యాణిలో 80.67, వాంకిడిలో 80.34 పోలింగ్ శాతం పోలింగ్ నమోదైంది. అలాగే సిర్పూర్ నియోజకవర్గంలో 81.89 పోలింగ్ శాతం నమోదైంది.

ప్రధాన పార్టీలు..

ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో పాగా వేసేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ప్రత్యర్థి పార్టీల ప్రచార సరళిని గమనిస్తూ ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ప్రచారం సాగిస్తున్నాయి. ఇందులో భాగంగానే మూడు పార్టీలు పల్లెల్లో ఇంటింటి ప్రచారం చేపడుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ఓటర్లకు తమ పార్టీల విదానాలు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నాయి. కూలీలు ఉపాధి పనులకు వెళ్తుండడంతో రాజకీయ పార్టీల నాయకులు అక్కడికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

- జిల్లా సంక్షేమశాఖ అధికారి భాస్కర్



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమశాఖా అధికారి భాస్కర్

ఆసిఫాబాద్, మే 7: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవా లని జిల్లా స్త్రీశిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారి భాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో బాల్య వివాహాల నియంత్రణపై ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తుకారాంభట్, బాలల సంక్షేమ సమితి చైర్మన్ వెంకటస్వామి, జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, డీఎల్‌పీవో సురేష్‌బాబుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణకు పాటుపడాలన్నారు. ఈ క్రమంలో అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. బాల్య వివాహాలు సామాజిక సమస్య అని, సమాజ చైతన్యంతోనే అరికట్టవచ్చని చెప్పారు. జిల్లాలో అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో పని చేయడం ద్వారా బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. వయసు నిర్ధారణ కోసం పాఠశాల నుంచి బోనఫైడ్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు జిల్లాలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశామని వివరించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేసి బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా అనేక ఆరోగ్య మానసిక సమస్యలు ఎదురవుతాయని ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమస్యలను గుర్తించి ఎదురయ్యే ఇబ్బందులను కౌన్సెలింగ్ ద్వారా తెలియజేయాలని సూచించారు. సమావేశంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు దశరథ్, సమీర్, అధికారులు రామకృష్ణ, మజార్ ఉన్నీసాబేగం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, మే 7: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్నామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దస్నాపూర్, అంకుసాపూర్‌తో పాటు జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో దేశాన్ని బీజేపీ భ్రష్టు పట్టించిందన్నారు. కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ పేద ప్రజల పొట్టకొడుతుందని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అయన వెంట నాయకులు బాలేష్‌గౌడ్, చరణ్, మల్లేష్, శివ, గోవింద్, మారుతి పాల్గొన్నారు.

పెంచికలపేట: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు గిరిజనులను మోసం చేశాయని తెలిపారు. కార్యక్ర మంలో లహన్‌రాజ్, సకారాం, రాజన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండలంలోని లోనవెల్లి గ్రామంలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావి శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు వేసి ఆహ్వానించారు.

చింతలమానేపల్లి: మండల కేంద్రంలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావి శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో వెంకన్న, మారుతి, శేఖర్, మహేష్, ప్రవీణ్, శంకర్ పాల్గొన్నారు.

కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

కెరమెరి, మే 7: ఉపాధిహామీ పనులకు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన ఆంద్‌గూడ, కరంజివాడ గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. కూలీల శాతాన్ని పెంచేందుకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం వలసల నివారణకు ఈజీఎస్ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. దీన్ని అర్హులైన కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో మల్లయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.